# రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

నీలగిరి, మే 23 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన పట్టభద్రుల సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, ఎంపీపీ మనిమద్దె సుమన్, జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, సీపీఎం నాయకులు ఎండీ సలీం, సయ్యద్ హాషం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం, మే 25 : మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగం గా శనివారం చక్రతీర్థ స్నానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆయన వేంకటేశ్వరాలయం, అనంత పద్మనాభస్వామి ఆలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ బిట్టు వసంతారవికుమార్, ప్రధానార్చకులు ఫణికుమారాచార్యులు, సంజయ్ త్రిపాఠి, నాయకులు భరత్ రెడ్డి, అనంతరెడ్డి, మొండికత్తి అశోక్, హర్యానాయక్, ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

# బీఆర్‌ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

• మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, 25: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందాయని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేటతండా గ్రామం లో కోదండ రామాలయం మొదటి వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మాజీ సర్పంచ్ బచ్చు లక్ష్మీదేవమ్మాసాయన్న, నాయకులు ఆవుల దేవేందర్‌రెడ్డి, మెండె రాధాశ్రీను, ఆలయ నిర్మాణానికి భూదాతలు సుదర్శన్, వెంకటేశ్వర్లు, అనూరాధ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూరె ఎల్లయ్య, ఆవుల మల్లారెడ్డి, సమ్మిడి భిక్షం, చిత్తలూరి ఎల్లయ్య, గౌని రమేశ్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో సోషల్ ఆడిట్ నిర్వహించాలి

• సామాజిక కార్యకర్త రుషికేశ్వర్‌రాజు

సమావేశంలో మాట్లాడుతున్న రిషికేశ్వర్‌రావు

మిర్యాలగూడటౌన్, మే25: మిర్యాలగూడ మున్సిపాలిటీలో గత 15 సంవత్సరాలుగా జరిగిన పాలనపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ప్రతి రూపాయి ఎలా ఖర్చు పెట్టారనే విషయం తెలుసుకునే హక్కు ఉందన్నారు. మున్సిపాలిటీకి ఎన్ని నిధులు వచ్చాయి, వాటిని ఎలా ఖర్చు చేశారో ప్రజలకు తెలుపాలన్నారు. మిర్యాలగూడ మాస్టర్‌ప్లాన్‌ను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలు, అఖిలపక్షం ఎదుట ఆడిట్ నిర్వహించి అధికారులు తమ నిజాయితీని నిరూపించుకోవాలని సూచించారు. సమావేశంలో దేవులపల్లి కార్తీక్‌రాజు, ఉప్పుతల మహేశ్, మంద శేఖర్, విజయ్, అజయ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, మే 25 : మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య కార్డు దారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తన ఇంటి వరండాలో 86బస్తాల్లో 43 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆర్ఐ ఫిర్యాదు మేరకు పాపయ్యపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది
సాదు వేణు S/o.పాండురంగం, H.No.3-8-81/1, ముదిరాజ్ వాడ, భువనగిరి నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.3571/2001, Sy numbers (765,770,771,772,774 & 775)Plot number 181(120 yards) గత వారంలో దమ్మాయిగూడ నుండి భువనగిరికి ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సంప్ర||9553847745.

WANTED
★బ్యాట్రి, ఆటో ఎలక్ట్రికల్ వర్క్ పని వచ్చినవారు కావలెను. పురుషులు మాత్రమే. సంప్ర: 9849727105.
NT-333859

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

• మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శనివారం దేవరకొండ పట్టణంలో మార్నింగ్ వాక్‌లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. రైతు రుణమాఫీ, బోనస్, రైతుబంధు విషయంలో రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. విద్యావంతుడు, ప్రభుత్వాన్ని అన్ని విషయాల్లో నిలదీసే రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

## ప్రశ్నించే గొంతుకను పెద్దల సభకు పంపాలి

• ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, మే 25 : ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ కోరారు. శనివారం మండలంలోని సత్యంపాడు, వస్రం తండా గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు, పట్టభద్రులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే రాకేశ్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ సభ్యుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చింతకాయల యాదయ్య, మీరావలి పాల్గొన్నారు.

## రాకేశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

• రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్

మిర్యాలగూడ, మే 25 : ఈ నెల 27న జరుగనున్న పటభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్దార్థ కోరారు. శనివారం పట్టణంలోని చైతన్యనగర్ చౌదరి ఫంక్షన్‌హాల్లో జరుగుతున్న యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొన్న మహిళలు, స్థానిక గ్రంథాయలంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులను వారు కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి పెద్దల సభకు పంపితే పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు అన్నబీమోజు నాగార్జునాచారి, కౌన్సిలర్లు తిరుమలగిరి స్వర్ణలతావజ్రం, ఇలియాస్‌ఖాన్, నాయకులు పునాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గాప్రసాద్, అంజన్‌రాజు, పల్లపు రామస్వామి, షోయబ్, శ్రీనివాస్‌యాదవ్, తిరందాసు విష్ణు, పందిరి వేణు, నాగుల్ పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో ప్రచారం

మిర్యాలగూడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని కొత్తగూడెం గ్రామంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు ప్రసాద్, అమరావతి సైదులు, శ్రీలతా విక్టర్, మహమ్మద్ పాల్గొన్నారు.

### శాలిగౌరారంలో..

శాలిగౌరారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్‌ఎస్‌వై మండలాధ్యక్షుడు కల్లూరి నాగరాజుగౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పట్టభద్రులు విద్యావేత్త రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట నాయకులు నందగణేశ్, చింతల శంకర్, బస్వరాజుబస్వరాజు, రాచకొండ గణేశ్ పాల్గొన్నారు.

త్రిపురారం : సత్యంపాడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

మిర్యాలగూడ : ఓటు అభ్యర్థిస్తున్న మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, నల్లమోతు సిద్ధార్థ

త్రిపురారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ : కొత్తగూడెం గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

# యూట్యూబ్ బ్లాక్‌మెయిలర్ తీన్మార్ మల్లన్నకు బుద్ధి చెప్పాలి

• విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక, విద్యావంతుడు అయిన ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న యూట్యూబ్ చానల్‌ను అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అటువంటి వ్యక్తులను చట్ట సభలకు పంపిస్తే శాసన మండలికి విలువలు ఉండవని, తెలంగాణ సంస్కృతి భ్రష్టు పడుతుందని పేర్కొన్నారు. అందుకోసం విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులే గెలిచారని, ఇప్పుడు కూడా అదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో పట్టభద్రులను కలిశామని, మల్లన్నను ఓడించాలని విద్యావంతులు కంకణం కట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులను మీడియాలో విచ్చలవిడిగా తిట్టిన మల్లన్నకు ఆ పార్టీ ఎమ్మెల్సీ సీటు ఇచ్చిందన్నారు. బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించి విద్యా సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే శాసన మండలిలో తన గళంతో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే తీన్మార్ మల్లన్నను ఓడించేందుకు కాంగ్రెస్ నాయకులే ముందున్నారని ఆరోపించారు. అభ్యర్థుల తీరును చూసి ఓటు వేయాలని పట్టభద్రులకు సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ రాకేశ్‌రెడ్డి గెలిస్తే పేద విద్యార్థుల చదువుల కోసం సంపాదించినది ఖర్చు చేస్తారన్నారు. తనకు వచ్చే గౌరవ వేతనంతో నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించడంతోపాటు వచ్చిన నిధులు సైతం లైబ్రరీ నిర్మాణం కోసం ఖర్చు చేస్తారని తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, నాయకులు యానాల అశోక్‌రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేయాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా పోలింగ్ సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. శనివారం జిల్లా ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పర్యవేక్షించారు. పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది సంతకాలు తీసుకొని అటెండెన్స్ రిజిస్టర్ నిర్వహించాలని, ప్రతి కౌంటర్‌కు కూలర్, తాగునీరు, మజ్జిగ వంటివి ఏర్పాటు చేయాలని ఆర్డీఓ రవి, తాసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు.

## మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

తిరుమలగిరి(సాగర్), మే 25: మండలంలోని ఎల్లాపురం తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ కుర్ర దీపునాయక్ మామ రమావత్ దీప్లానాయక్ శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి గ్రామానికి వెళ్లి దీప్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, నాయకులు బీవీ రమణరాజు, బిచ్చానాయక్, భిమ్లానాయక్, లాలూనాయక్, బాలూనాయక్, తావునాయక్, సర్మన్‌నాయక్ ఉన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని 18 వాహనాలు సీజ్

కొండమల్లేపల్లి, మే 25 : మండల కేంద్రంలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్లు లేని 18 వాహనాలు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు పెందోట సోము

నార్కట్‌పల్లి, మే 23 : విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు నార్కట్‌పల్లికి చెందిన పెందోట సోము ఎంపిక య్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలందించిన వారికి విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ హైదరాబాద్ వారు లెజెండ్రీ అవార్డులు అందిస్తున్నారు. 2024 సంవత్సరపు అవార్డుల కోసం ఎంపిక చేసిన 55 మందికి ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డులు అందించనున్నట్లు సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వనాథుల పుష్పగిరి తెలిపారు. ఈ సందర్భంగా పెందోట సోము మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన సెంటర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు

• ఏడీఏ రామారావు

హాలియా : తనిఖీలు నిర్వహిస్తున్న ఏడీఏ సందీప్‌కుమార్

నకిరేకల్, మే 25 : విత్తన డీలర్లు అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని సహాయ వ్యవసాయ సంచాలకుడు డి. రామారావునాయక్ హెచ్చరించారు. నకిరేకల్‌లోని రైతువేదికలో శనివారం విత్తన డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. రైతులు అధీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని, విత్తన ప్యాకెట్‌పై జీఈఏపీ అప్రూవల్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పంటకాలం పూర్తయ్యే వరకు విత్తనాలకు సంబంధించిన రసీదు, వాడిన విత్తన ప్యాకెట్లను భద్రపరుచుకోవాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహ్మద్ జానిమియా, ఏఈఓలు లింగయ్య, నాగరాజు, హిదాయతుల్లా, బీటీఎంలు విక్రమ్, సందీప్, డీలర్లు పాల్గొన్నారు.

### బ్లాక్ మార్కెటింగ్ చేస్తే చర్యలు

మునుగోడు : డీలర్లు విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏడీఏ ఎల్లయ్య హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు, రికార్డులు పరిశీలించారు. డీలర్లు నిబంధనలు పాటించాలని సూచించారు. ఆయన వెంట ఏఓ శ్రీనివాస్‌గౌడ్, టెక్నికల్ ఏఓ మల్లేశ్ ఉన్నారు.

### హాలియా, పెద్దవూరలో తనిఖీలు

హాలియా/పెద్దవూర, మే 25 : నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఏడీఏ సందీప్‌కుమార్ హెచ్చరించారు. శనివారం హాలియాతో పాటు పులిమామిడి, రామడుగు, పెద్దవూర మండలం కేంద్రంతో పాటు పర్వేదుల గ్రామంలో ఫర్టిలైజర్, సీడ్స్ షాపులను తనిఖీ చేశారు. విత్తనాలు అధిక రేట్లకు విక్రయిస్తే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి సరిత ఉన్నారు.

## పాలవ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

నీలగిరి, మే 25 : జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డు, సెయింట్ ఆంథోనీస్ పాఠశాల వద్ద శనివారం బైక్‌ను పాలవ్యాన్ ఢీకొనడంతో జిల్లా కేంద్రానికి చెందిన మదాని ఆంథోనీ (60) మృతి చెందాడు. నల్లగొండ వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మదాని ఆంథోనీ తన బైక్‌పై వెళ్తు యూటర్న్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన పాలవ్యాన్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## 27న శేషు సంస్మరణ సభ

మిర్యాలగూడ, మే 25 : సమాజంలో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా పోరాడిన ప్రజాస్వామిక వాది శేషు అని ఈ నెల 27న నిర్వహించే శేషు సంస్మరణ సభను విజయవంతం చేయాలని శేషు మిత్రమండలి సభ్యులు బీసం రామయ్య కోరారు. శనివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించే సభకు విద్యావంతులు, శేషుమిత్ర మండలి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, డీటీఎఫ్ బాధ్యులు భిక్షమయ్య, నాయకులు జాడి రాజు, నారాయణరెడ్డి, హఫీజ్, హరి, హుస్సేన్, గులాం అహ్మద్ పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

కొండమల్లేపల్లి, మే 25 : ఎలక్ట్రిసిటీ బోర్డులో 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ట్రాన్స్‌కో డీఈ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందించారు. బిల్ కలెక్టర్లకు జీఓ నంబర్ 11 ప్రకారం కనీస వేతనం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటయ్య, బిజిలీ లింగయ్య, బిల్ కలెక్టర్ల సంఘం నాయకులు టి. లక్ష్మయ్య, ఎం. పర్వతరెడ్డి, బి. వెంకటమ్మ, కలీంబాబా, ఎస్ నాగేశ్, జై. జగన్, ఎన్ ప్రవీణ్, వెంకటయ్య, దివ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

రామగిరి, మే 25: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం జరిగిన ప్రథమ సంవత్సర పరీక్షలో 2045 మంది హాజరుకాగా 184 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 89 మంది విద్యార్థులకు 76 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన రెండో సంవత్సరం పరీక్షలో 674 విద్యార్థులకు 609 మంది హాజరుకాగా 65 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో141 మందికి 122 మంది హాజరయ్యారు.

# బ్యాడ్మింటన్ క్రీడాకారులకు పారితోషికం

శశాంక్‌కు పారితోషికం అందిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ, మే 25 : ఇటీవల గోవాలో జరిగిన అండర్–15 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వనమాల శశాంక్‌కు క్లియోస్పోర్ట్స్ క్లబ్ వారు రూ.50వేల పారితోషికాన్ని అందించారు. శనివారం మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వారికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శశాంక్ బ్యాడ్మింటన్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మనకు గర్వకారణమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కోచ్ రామకృష్ణ, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# రైతులకు బోనస్ ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్

-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

మాట్లాడుతున్న బండి సంజయ్

నీలగిరి, మే 25 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ధాన్యానికి బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇవ్వకుండానే రైతులను మోసం చేసిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ విమర్శించారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ తర్వాత బండారు గార్డెన్స్‌లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ పరీక్షల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థులను మానసిక వేదనను గురి చేస్తున్నదని అన్నారు. ఇంటర్ విద్యార్థికి 97 మార్కులు వస్తే 77 మార్కులు ఇచ్చారని, రీవ్యాల్యుయేషన్‌కు దరఖాస్తు పెట్టుకుంటే అసలు సంగతి బయట పడ్డదని తెలిపారు. ఇంత వరకు రైతుబంధు పడలేదని, ఆసరా పింఛన్ రూ. 4 వేలు పెంచి ఇవ్వలేదన్నారు. పెండ్లి చేసుకున్న ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తా అని ఇవ్వలేదు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హిందువులను అడుగడుగునా అవమానిస్తున్నారని, అందుకే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు వారితో యుద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ప్రకాశ్‌రెడ్డి, గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడి, నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, పోతెపాక సాంబయ్య,మునికుమార్ పాల్గొన్నారు.

# పాలకూరి అశోక్‌కు గౌడసంఘం మద్దతు

మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

నీలగిరి, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కుమార్ గౌడ్‌కు గౌడ సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్య గౌడ్ తెలిపారు. పట్టణంలోని గౌడ సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకుల కొండారం గ్రామంలో నిరుపేద గీతకార్మిక కుటుంబంలో పుట్టి, ఉన్న విద్యను అభ్యసించి, నిరుపేద నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు అశోక్ అకాడమీని స్థాపించారన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ఉద్యమించిన ఘనత అశోక్‌గౌడ్‌దే అన్నారు. ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపించాలని, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం చట్ట సభలలో పోరాడుతాడన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల శంకర్ గౌడ్, బండారు గోవర్ధన్‌గౌడ్, మామిడి సత్తయ్య గౌడ్, వీరమల్ల నాగరాజు గౌడ్, మాదగొని దశరథగౌడ్ పాల్గొన్నారు..